నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 14, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# ప్రజలు దీవించి గెలిపించండి

- అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపెడతా..
- కల్వకుర్తి రోడ్ షోలో పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 13:

**నియోజకవర్గ ప్రజలు** దీవించి గెలిపించండి అభివృద్ధి అంటే ఏ విధంగా ఉంటుందో చేసి చూపెడతానని పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ప్రజలను ఉద్దేశించి అన్నారు. శనివారం కల్వకుర్తిలోని రోడ్ షో నిర్వహించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తా కూడలిలో కార్నల్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలను ద్వేషించు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు మన పార్లమెంటు అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు గెలిపించవలసిన అవసరం ఎంతైనా మిగతా 2లో..








## జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో
# ఉచిత మెడికల్ క్యాంపు

2లో..

## మల్కాజ్‌గిరిలో బీజేపీ జెండా ఎగరడం మళ్లీ మోదీ ప్రధాని కావడం ఖాయం



వివరాలు 02లో..

# ప్రజలు దీవించి గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి..)

ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ చేపట్టిన, చేపట్టబోతున్న అభివృద్ధిని ప్రజలకు సంపూర్ణంగా వివరించి ఓటు వేసే విధంగా ప్రజలకు దగ్గర కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగితే అభివృద్ధిలో మరింత దూసుకుపోతామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షాన నిలబడే పార్టీ అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. యువనేత రాహుల్ గాంధీ నేతృతంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపైన ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంబేద్కర్ మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

- బోయిన్‌పల్లి డా.బి.ఆర్ అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా సోమా దేవేందర్ రెడ్డి ఎన్నిక

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, వేజిటేబుల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన సోమా దేవేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ స్టేట్ వెజిటేబుల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షునిగా సోమ దేవేందర్ రెడ్డి ఇకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోయిన్ పల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ వేజిటేబుల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు ఈ నెల 13వ తేదీ నామినేషన్ల గడువు ముగియడంతో, సోమ దేవేందర్ రెడ్డి నామినేషన్ దాకలు చేశారు. నామినేషన్ దాఖలు గడువు ముగిసేనాటికి ఇతరులు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఆయన అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవమైనది. ఒకే నామినేషన్ రావటంతో దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా సోమ మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను నూతన అధ్యక్షుడిగా రైతులకు వ్యాపారస్తులకు మార్కెట్లో తాగునీటి, పార్కింగ్, వీధి దీపాలు, డ్రైనేజీ, దుకాణాల నిర్వహణ తదితర సమస్యలు లేకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో నూతన కమిటీ సభ్యులతో పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, మిరియాల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పీ.కే.కృష్ణ, ప్రభాకర్, సీ.టు అంజి, శ్రీనివాస్, సదానంద్, సత్యనారాయణ, ఎం.కె.బి.రాజు, సి.ఎస్ అంజి, సూరి పాల్గొన్నారు.

## బి.పి మండల్ కృషి మరువలేనిది

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 13:**

బి.సిలను పట్టిపీడిస్తున్న పేదరికం, వెనుకబాటు తనం నుంచి వారిని బయట పడేసే ప్రయత్నంలో బి.పి మండల్ చేసిన కృషి మరవలేనిది. బి.పి రిజర్వేషన్ల పితామహుడు బి.పి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కేంద్రంలో బి.సి లకు రిజర్వేషన్ల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు. మండల్ కమిషన్ లోని 40 సిఫారసులను పూర్తిగా అమలులోకి కతెచ్చి బిసిల సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అన్నారు. మండల కమిషన్ రిపోర్ట్ లో కేవలం రెండు సిఫారసులు మాత్రమే ప్రభు త్వం అమలు చేసిందన్నారు. 30 ఏళ్ళైనా మిగిలిన సిఫారసులు అమల్లోకి రాకపోవడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధం అన్నారు.



### జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంపు





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

జనహిత సేవా ట్రస్ట్ కిమ్స్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో బొల్లారం గంగపుత్ర సంఘంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జనరల్ బి.పి, షుగర్, ఈసీజీ, రక్త పరీక్ష, ఆర్థోపెడియాట్రిక్ సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... జనహిత సేవా ట్రస్ట్ కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్ ఎంతో మంది పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. గత బుధవారం నాడు పదవ తరగతి ఇంటర్మీడియట్ పిల్లలకు అవగాహన సదస్సులు కూడా నిర్వ హించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అనేకమైన శిబిరాలు, వివిధ కల్చరల్, గేమ్స్ నిర్వహించి పేదలకు వైద్యం మరింత అందుబాటులో విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ శివకుమార్, ఉజ్వల్, పూజిత, విక్రమ్ లతో పాటు గంగపుత్ర సంఘం అధ్యక్షులు యోగేష్, జనరల్ సెక్రెటరీ జయరాజ్, మహిళ అధ్యక్షురాలు స్వరూప, సభ్యులు పాల్గొన్నారు.

### మల్కాజ్‌గిరిలో బీజేపీ జెండా ఎగరడం

# మళ్లీ మోదీ ప్రధాని కావడం ఖాయం



**కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:**

దేశంలో ఎన్డీయే కూటమి 400 సీట్లు గెలిచి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, మల్కాజ్ గిరి భాజాపా అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓల్డ్ బోయిన్ పల్లి ప్రియదర్శిని హెూటల్ నుండి దుబాయ్ గేట్ వరకు పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో ఆధ్యాంతం ప్రజలకు ఈటల రాజేందర్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రోడ్ షోలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు, భాజాపాశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 4 నెలలు అయినప్పటికీ హామీలు అమలు కాలేదని విమర్శించారు. 4 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, 420 హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు.లంకె బిందెలున్నాయని రేవంత్ ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడ్డం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్రంలోనే హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ దేశం వ్యాప్తంగా ఎన్నికల వేళ ఇస్తున్న హామీలను ఏ విధంగా నెరవేరుస్తుందని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది ఒక కలగానే మిగిలిపోతుందని, దేశంలో కాంగ్రెస్ ను నమ్మి పరిస్థితి లేదని స్పష్టం చేశారు.. కాం గ్రెస్కు ఓటు వేసి ప్రజలు తమ ఓటు హక్కును వృధా చేసుకోవద్దని సూచిం చారు. మల్కాజ్ గిరి ప్రాంతంలో రహదారు లు, స్కై వేలు, ఎలివేటెడ్ కారిడార్లు, ఇతర అభివృద్ధి జరగాలంటే భాజపా కేంద్రంలో ఉంటేనే సాధ్యమవుతుందని వెల్లడించారు. దేశం ప్రగతి శీలంగా ప్రశాంతంగా ఉండా లంటే మోడీ మరోసారి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవినీతి, ఉగ్రవాద రహితంగా దేశాన్ని మార్చిన ఘనత నరేంద్ర మోది దే అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతా రావు, భానుక మల్లికార్జున్, మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ ఎలగంటి సత్యమూర్తి, పప్పు పటేల్, గుండాల జగదీష్ బాబు, సంతోష్ గౌడ్, కన్నె ప్రకాష్, బూతు ప్రెసిడెంట్ 80.81.82 సాయి లోహిత్, సాయి లీల, శ్రీనివాస్, విగ్నేష్, బిజెపి నేతలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అమ్మ అనాధ ఆశ్రమం ట్రస్ట్, నాగ మద్దయ్య ఛారిటీ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 13:** అమ్మ అనాధ ఆశ్రమం ట్రస్ట్, నాగ మద్దయ్య ఛారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చలివేంద్రం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, బి.జె.పి సీనియర్ నాయకులు సిద్దాల ఐలయ్య, స్టేట్ బీజేవైఎం జాయింట్ సెక్రెటరీ అనిత రెడ్డి, యకత్పుర ప్రబారి, నూకల పద్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ కాశిరెడ్డి పద్మా రెడ్డి, నాగోల్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధిక దామరాజు, జనరల్ సెక్రెటరీ కవిత, జైపూర్ కాలనీ బి.జె.పి కార్యకర్త నరేందర్ సింగ్ పాల్గొని ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ చలివేంద్రం ఏర్పాటుచేసి ఎంతో మందికి దాహార్తిని తీరుస్తున్న అమ్మా అనాధ ఆశ్రమం ట్రస్ట్ చైర్మన్, బి.జె.పి పార్టీ సంస్కృతిక శాఖ కన్వీనర్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణను అభినందించారు. చలివేంద్రమే కాకుండా కళాకారులకు చేయూతని అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మల్లెపూల వెంకటరమణ మాట్లాడుతూ చలివేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత 22 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తి తీరుస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్యదర్శి మధు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న రాజేష్ యాదవ్ సేవలను గుర్తించి సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 13:** పట్టణ కేంద్రానికి చెందిన బసనబోయిన రాజేష్ యాదవ్ ఇటీవల యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజేష్ యాదవ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శాలువా కప్పి సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మాట్లాడుతూ రాజేష్ యాదవ్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీల కార్యకర్తగా, యూత్ మండల నాయకునిగా, ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని, ఆయన సేవలను పార్టీ గుర్తించి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ యువత సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఇంకా ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేస్తూ కష్ట కాలంలో పార్టీని వీడకుండా పార్టీయే ప్రాణంగా భావిస్తున్న వారి సేవలను కూడ త్వరలో గుర్తించి వారికి కూడా తగిన ప్రాధాన్యత నిచ్చి సన్మానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షునిగా ఎల్లపాగ జాను!

**నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాము!!**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ (నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 13) :** తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న మాదిగ ఆదేశాల మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దండోరా జిల్లా అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాము నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల గ్రామ కమిటీలను వేయాలని జిల్లా అధ్యక్షుడికి సూచించారు ఎస్సీ వర్గీకరణకై మలిదశ ఉద్యమాలకు మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి జిల్లా నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## వచ్చే ఎన్నికలలో హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీ గెలిపించాలి



**కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం చేపట్టిన పట్నం సునీత మహేందర్ రెడ్డి, శ్రీ గణేష్**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కంటోన్మెంట్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిలు తెలిపారు. శనివారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని గాంధీనగర్, కాకాగుడా, లక్ష్మీ నగర్, సాకలిబస్తీ, లాల్ బజార్, శాస్త్రి నగర్, చిన్న కమెల, పెద్దమ్మ టెంపుల్, రసూల్ పుర, ఇందిరమ్మ నగర్, రీసాల బజార్, చింతల్ బస్తి, వడ్డెర బస్తి, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో, కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెన్నెల గద్దర్ తో కలిసి అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. శ్రీ గణేష్ సునీత మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ... బిజెపి బిఆర్ఎస్ ఇద్దరు ఒకటేనని, వారికి ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని వారు ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీసీ కెమేరా ఓపెనింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,



**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:** కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లడుతూ దుకాణాలు కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద మరియు కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం మంచిది ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధార పడుతున్నారు. ఇళ్లలో కాని కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్,జనరల్ సెక్రటరి శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## మార్నింగ్ వాకర్స్‌ని కలిసిన నల్లగొండ బి.జె.పి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) - ఏప్రిల్ 13 :** ఎన్నికల ప్రచారం లో భాగంగా నల్లగొండ బి.జె.పి పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గౌట్ కాలేజీ గ్రౌండ్లో మరియు ఎన్.యస్.పి క్యాంప్ గ్రౌండ్ అదేవిధంగా అక్కడి నుండి సుందరయ్య పార్క్ కి చేరుకొని, అటు నుండి రైతు బజార్ ని సందర్శించి మార్నింగ్ వాకర్స్ ని కలసి బి.జె.పి కి ఓటు వేయమని మార్నింగ్ వాకర్స్ ని మరియు ప్రజలను అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ మరొక్కసారి బి.జె.పి కి అవకాశం ఇవ్వాలని కోరారు.



## శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించాలి

**శ్రీ రామనవమి ఏర్పాట్ల పై సమీక్ష: మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్...**



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ 6వ వార్డులోని శివ పంచాయతన హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ బోర్డు ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ, ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ రామ నవమి ఏర్పాట్ల పై ఆలయ కమిటీ సభ్యుల తో చర్చించారు.జంపన మాట్లాడుతూ... శ్రీ రాముల వారి కళ్యాణంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని దేవుడి ఆశీర్వదాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో శంకరయ్య, విజయ్, విఘ్నేష్, సాయి యాదవ్, నాగ భూషణం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరి గడ్డ రాగిడి లక్ష్మారెడ్డి అడ్డా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ ,మచ్చ బొల్లారం :** ఈరోజు మచ్చ బొల్లారం, సామల వెంకట సంజీవ రెడ్డి ఫంక్షన్ హాల్ మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కౌన్సిలర్ డోలీ రమేష్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఢిల్లీ పరమేశ్ అధ్యక్షతన మచ్చ బొల్లారం డివిజన్ బి అర్ ఎస్ నాయకుల సన్నాహక సమావేశనికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ,మల్కాజ్ గిరి నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి , మాజీ ఎం.బి.సి ఛైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల వలె పనిచేసి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీ లు విఫలమైన విషయంన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని , అల్వాల్ మచ్చ బొల్లారం రైల్వే చక్రబంధం నుండి విముక్తి పొందాలంటే, మల్కాజ్గిరి మరింత అభివృద్ధి చెందాలంటే , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు అనంతరం పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే మల్కాజ్గిరిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జే ఏ సి వెంకన్న, రావుల అంజయ్య,మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కౌన్సిలర్ డోలి రమేష్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఢిల్లీ పరమేశ్ , వెంకటేష్ యాదవ్, శోభన్, పవన్ అథిక్ పాషా, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ , సరితా రెడ్డి, వి యన్.రాజు, సత్యనారయణ, ప్రశాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పవన్, సందీప్, హనుమాన్ చారీ, జావేద్ ,ఆరిఫ్, రహమాన్, వెంకటేష్, సురేష్, అశ్విన్, సులోచనా , సరితా, హరిత, వర్ష, శోభా, , కార్యకర్తలు , మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఇంటిముందు నిరసన





### తమ డబ్బులు చెల్లించాలంటూ బాధితులు ఆందోళన

### తమ డబ్బులు చెల్లించకపోతే ఎన్నికల ప్రచారంలో కూడా అడ్డుకుంటామని హెచ్చరిక

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో వసూలు చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలంటు, కంటోన్మెంట్ ఉప ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదిత సాయన్న ఇంటి ముందు భాదితులు ఆందోళన చేపట్టారు. టిఆర్ఎస్ నేత సదానంద గౌడ్, నాగినేని సరిత లు బాధితులతో కలిసి వారు మాట్లాడుతూ... గతంలో దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న ఉన్నప్పుడే ఒక్కొక్కరి డబల్ బెడ్ రూమ్ బాధితుల నుండి 5 నుండి 10 లక్షల వరకు దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న వారి కూతుర్లు దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత, నివేదిత ల సమక్షంలోనే ఇచ్చామని వారు తెలిపారు. ఎమ్మెల్యే సాయన్న హయాంలో డబల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేశారని.. మాడ్ పోర్ట్, మారేడ్ పల్లిలోని డబల్ బెడ్ రూమ్ ల కోసం 50 కి పైగా బాధితుల నుంచి 1 కోటి, 40 లక్షల రూపాయల వరకు వసూలు చేశారని. సాయన్న చనిపోవడంతో లాస్య ఎమ్మెల్యే గా పోటీ చేసిన సమయంలో డబ్బులు తిరిగి ఇస్తామని నమ్మించారని, మరల ఇప్పుడు రోజు పిలిచి వాయిదాలు వేస్తూ ఎవరికి చెప్పవద్దని ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆవేదన చెందారు. తమ చెల్లించిన డబ్బులను వెంటనే మాకు చెల్లించలంటూ అబ్యర్థి నివేదిత కార్యాలయం ముందు ఆందోళన చేస్తూ నినాదాలు చేశారు. వెంటనే తమ డబ్బులు తమకు ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో పాటు..అధికారులకు ఎవరెవరికి ఎంత ఇచ్చామో ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. తమ డబ్బులు ఇవ్వకుంటే ప్రచారంలో కూడా నిరసన తెలుపుతామంటూ బాధితులు హెచ్చరించారు...

# సీతారామచంద్రస్వామి కళ్యాణం బ్రహ్మోత్సవాల జాతరకు సీఎంకు ఆహ్వానం









**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 13:** అచ్చంపేట నియోజకవర్గం చారగుండా మండలం సిరిసినగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మహోత్సవ జాతర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ బిఆర్ఎస్ చెప్పే కల్లబొల్లి మాటలు మల్కాజ్గిరి ప్రజలు నమ్మరు

### మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్

**నేటి ఫోకస్ న్యూస్, కొంపల్లి:** కొంపల్లి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ఓడించే ఉద్దేశంతో మాత్రమే కాంగ్రెస్కు ఓటు వేశారు తప్ప కాంగ్రెస్ హామీలకు లొంగిపోయి కాదు బిఆర్ఎస్ బిజెపి ఒకటేనంటూ మీడియాలో ప్రచారాలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు హుజురాబాద్ ఎన్నికల సమయంలో కేవలం నన్ను ఎలాగైనా ఓడించాలని ఉద్దేశంతో మాత్రమే అమలు చేయలేని దళిత బంధు హామీ నిచ్చాడు ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇస్తామంటూ నమ్మబలికాడు ఇవన్నీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఉచితలకు ప్రజలు మోసపోకూడదని తెలంగాణకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలన్నా రోడ్లు కావాలన్నా ప్రాజెక్టులు కావాలన్నా ఐటీ కంపెనీలు రావాలన్నా మల్కాజ్గిరి పార్లమెంటులో



బిజెపి జెండా ఎగురవేయాలి ఇక్కడ బిజెపి పార్లమెంట్ మెంబర్ గా నన్ను గెలిపించిన తర్వాత మళ్లీ వస్తా ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించే దిశగా స్వయంగా ప్రధాని మోడీని కలిసి తీర్చగలనని మాట ఇస్తున్నాను ఒక్క ఓటు కూడా వృధా చేయకుండా మన బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించవలసిందిగా కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు